క్లుప్తంగా

ఆదిత్యుని సన్నిధిలో ఉన్నతాధికారులు



పోలా భాస్కర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్ కుటుంబసమేతంగా స్వామిని దర్శించుకుని గోధుమల మొక్కు చెల్లించుకున్నారు. ఈవో వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రత్యేక స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. వీరి వెంట ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్ర రావు, సీనియర్ లెక్చరర్ రామజోగినాయుడు ఉన్నారు. జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ (భువనేశ్వర్ జోన్) చీఫ్ కమిషనర్, ఐఆర్ఎస్ అధికారి ఎస్.జె.సత్యేంద్రకుమార్ సింగ్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. అరిణాం అక్కివలసలో గల శ్యాం క్రిగ్ ఫిస్టన్స్ పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన యూనియన్ కార్యవర్గ సభ్యులను ఆదివారం అభినందించారు. అనంతరం యూనియన్‌ను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికుల కుటుంబాలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలు ముగిశాక గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా సమస్యలపై ఐక్యంగా పోరాడాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ నాయకులు సతీస్, సురేష్, సన్యాసి, వీరస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు సత్తారు గోపి, పైడిపెద్ది శ్రీను పాల్గొన్నారు.

పీసకు అభినందనలు



పీస గోపి

గార: మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షునిగా ఎంపికైన కొర్ని సర్పంచ్ పీస గోవింద రాజులు (గోపి) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, జెడ్పీటీసీ మార్పు సుజాతమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, మళ్ల నారాయణమూర్తి, కొయ్యాన నాగభూషణం తదితరులు ఆదివారం అభినందనలు తెలిపారు.

నర్సింగ్ కళాశాల భవనాల పరిశీలన

శ్రీకాకుళం రూరల్: సింగుపురంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న నర్సింగ్ కళాశాలను రిమ్స్‌లో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆదివారం సందర్శించారు. నిర్మాణంలో ఉన్న భవనాలు, వసతి గృహాలను పరిశీలించారు. భవనం అందుబాటులోకి వస్తే ఇక్కడి నుంచే హాస్టల్ వసతి, చదువులు కొనసాగించనున్నట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగం చొరవ చూపి త్వరితగతిన భవనాలను ప్రారంభించాలని విద్యార్థులు కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి



చిట్టి జనార్దనరావు

శ్రీకాకుళం రూరల్: వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని శ్రీకాకుళం రూరల్ మండల పార్టీ అధ్యక్షునిగా నియమితులైన చిట్టి జనార్దనరావు అన్నారు. తనను పదవికి ఎంపిక చేసినందుకు మంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

చర్చిలో కొట్లాట

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని చౌకబజారు వీధి సమీపంలో తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్‌ను మార్చాలన్న విషయంలో ఆదివారం ఇరు వర్గాల మధ్య గొడవ జరిగి కొట్లాటకు దారి తీసినట్లు శ్రీకాకుళం రెండో పట్టణ సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సీఐ, బాధితులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం చర్చిలో స్టేజిపైకి వ్యాఖ్యం చెప్పేందుకు మదనాపురానికి చెందిన వేమగిరి రమణ, అతని కుమారుడు ధర్మరాజు వెళ్లారు. అదే సమయంలో డీటీడీటీ కుమార్, అతని కుమార్తె బృంద, పాస్టర్ జాకబ్, సతీష్ రత్నలు అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన వారికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బందితో వెళ్లి గొడవను సద్దుమణిగించారు. ఇరువర్గాలు రిమ్స్ ఆస్పత్రికి వెళ్లి ఔట్‌పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరికొందరు టూటౌన్ సీఐ వద్ద ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలు సంయమనంతో ఉండాలని పోలీసులు హితవుపలికారు.

స్వచ్ఛతలో మేముసైతం!

ప్రభుత్వం పిలుపుమేరకు ఆదివారం ఊరూవాడా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వీధులు, కార్యాలయాల ఆవరణలు, తీరప్రాంతాల్లో పేరుకు పోయిన చెత్తాచెదారాలను ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు స్వచ్ఛందంగా తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామంటూ ప్రతిజ్ఞ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



అరసవల్లి: ఇంద్రపుష్కరిణి ఘాట్ మెట్లను శుభ్రం చేస్తున్న ఎంపీ జి.వి.ఎల్.నరసింహారావు



శ్రీకాకుళం కల్చరల్: ప్రతిజ్ఞ చేస్తున్న పద్మావతినగర్ కాలనీవాసులు



అరసవల్లి: జెడ్పీ కార్యాలయ ఆవరణను శుభ్రం చేస్తున్న సీఈవో వెంకట్రామన్, డీపీఓ రవికుమార్ తదితరులు



శ్రీకాకుళం రూరల్: పెదగనగళ్లపేట తీరంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



గార: గారలో మానవహారంగా ఏర్పడిన అధికారులు, గ్రామస్తులు



శ్రీకాకుళం రూరల్: పెదగనగళ్లపేట బీచ్‌లో చెత్తను ఏరుతున్న అధికారులు, స్థానికులు



శ్రీకాకుళం రూరల్: తహశీల్దార్ కార్యాలయంలో చెత్తతొలగిస్తున్న అధికారులు, సిబ్బంది



లావేరు: బెజ్జిపురంలో శ్రమదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లావేరు: మురపాక కేజీబీవీ వద్ద చెత్తాచెదారాలను తొలగిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బాలికలు



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో స్వచ్ఛతా హీ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: భగీరథపురంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం



రణస్థలం: లంకపేట కేజీబీవీ పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు



రణస్థలం: జే.ఆర్.పురంలో ఎన్ఈఆర్ స్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు



జి.సిగడాం: వాండ్రంగిలో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం



జి.సిగడాం: కేజీబీవీలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు



లావేరు: మురపాకలోని పీజీ నగర్ కాలనీలో ర్యాలీ చేస్తున్న కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు



ఎచ్చెర్ల క్యాంపస్: వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవీంద్ర

శ్రీకాకుళం అర్బన్: నడక, నడత మనిషి మనుగడలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, నడవండి.. నడిపించండి అనే నినాదంతో వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు పయనిస్తున్నాయని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.పి.రవీంద్ర అన్నారు. ఆదివారం శ్రీకాకుళం జెడ్పీ సమావేశ మందిరంలో ఇంటర్నేషనల్ 102 క్యాబినేట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్షును పెంచే ఏకైక సాధనం నడక మాత్రమేనని, ప్రతీ ఒక్కరూ నడక సంఘాల్లో చేరి ఆరోగ్యం పెంపొందించుకోవాలని కోరారు. దేశంలో 1450 వాకర్స్ క్లబ్‌ల పరిధిలో 4.75లక్షల మంది సభ్యులు ఉన్నారని వివరించారు. అంతకుముందు శ్రీకాకుళం జెడ్పీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వాకర్స్ గవర్నర్ కె.సత్యం, క్యాబినెట్ కార్యదర్శి కె.ద్వారకానాథ్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఐ.గున్నేశ్వరరావు, కుబేర్ జోనర్ శివప్రసాద్, ఎస్.ఎస్.ఎస్.ఎస్.రాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, కూన వెంకట రమణమూర్తి, పి.ఉమామహేశ్వరరావు, గుడ్ల సత్యనారాయణ, కె.మురళీధర్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బి.వి.రవిసంకర్, గోలీ సంతోష్, బి.దేవీప్రసాద్, ఎస్.సంజీవరావు, వై.మోహన్, గోలీ ఉమామహేశ్వరరావు ఆర్.వి.ప్రసాద్, డాక్టర్ జి.ఎన్. రావు,జేసీ పట్నాయక్, గురు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



బుడగుట్లపాలెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలి గ్రామ సచివాలయం రెండు పరిధిలోని బుడగట్లపాలెంలో ఆదివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యం శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిస్థితి తెలుకుంటున్నారు. ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. సమస్యలు ఉంటే ఆరోగ్యశ్రీకి రిఫర్ చేయనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ వద్దాది కిశోర్ తెలిపారు. బీపీ, సుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పూర్తిస్థాయిలో మందులు, పరీక్షలు ప్రభుత్వం ఉచితంగా అందజేయటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ఎచ్చెర్ల/ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయ సాగులో ఏడాది మొత్తం ఆదాయ వచ్చేలా పంటల సాగు (365 రోజుల సాగు)పై మెట్టపేట గ్రామంలో ఆదివారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి వై.చంద్రకళ, బృందం సభ్యులు ప్రకృతి వ్యవసాయ పద్ధతలను వివరించారు. ఈ సాగు వల్ల ఎకరాలకు నెలకు కనీసం రూ.50 వేల ఆదాయం వస్తుందన్నారు. పలు రకాల కూరగాయల విత్తనాలు వరుస క్రమంలో నాటాలన్నారు. ఎంపిక చేసిన పంటల సాగు వల్ల చీడపీడలు, తెలుగుళ్లు వంటి సమస్యలు ఉండవన్నారు. ప్రతీ రైతు కనీసం 20 సెంట్లల్లో 365 దిగుబడి సాగుకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



లావేరు: లావేరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



రణస్థలం: పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

లావేరు: పుస్తక పఠనంతో విజ్ఞానం లభిస్తుందని లావేరు శాఖాగ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. శాఖాగ్రంథాలయంలో ఆదివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. రామాయణం, మహాభారతం, బైబిల్, ఖురాన్‌తోపాటు అనేక రకాల పుస్తకాలను ప్రదర్శించారు. గ్రంథాలయాధికారి మాట్లాడుతూ ఫోన్, టీవీలను చూడటం తగ్గించి పుస్తకాలను చదివితే ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయన్నారు. గ్రంథాలయ సహాయకుడు ఎ.గడ్డియ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటపాటలతోనే మానసికోల్లాసం

రణస్థలం: విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని రణస్థలం శాఖాగ్రంథాలయాధికారి పి.వరలక్ష్మి తెలిపారు. గ్రంథాలయంలో విద్యార్థులతో పుస్తక ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని అందిస్తాయన్నారు. కథలు, తెలుగు పద్యాలు, మేధస్సును పెంపొందిస్తాయన్నారు. ఉపాధ్యాయులు కరిమజ్జి భాస్కరరావు, పాఠకులు పాల్గొన్నారు.

ఆకెళ్లకు జ్యోతిష్య ప్రముఖ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న ఫణిబాబు శర్మ

రణస్థలం: మండలంలోని పైడిభీమవరం గ్రామానికి చెందిన ఆకెళ్ల ఫణిబాబుశర్మకు జ్యోతిష్య ప్రముఖ్ అవార్డు వరించింది. ఈ మేరకు ఆయన ఆదివారం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణ సంక్షేమ వేదిక సభ్యులు జ్యోతిష్య పండిత మహా సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించారన్నారు. ప్రముఖ జ్యోతిష్యుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

లడ్డూ వేలం



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో లడ్డూ ప్రసాదాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాల్లో గణపతి నవరాత్రుల ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పొన్నాడలో శ్రీరామా యువశక్తి నిర్వహిస్తున్న వేడుకల్లో ఆదివారం లడ్డూ వేలం వేశారు. సీర రామారావు రూ.18,500లకు లడ్డూ ప్రసాదాన్ని కై వసం చేసుకున్నారు. తోటపాలెం, కుశాలపురం, చిలకపాలెం గ్రామాల్లో అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

జి.సిగడాం: వినాయక నవరాత్రుల సందర్భంగా మండలంలోని మర్రివలస, పెంట, వాండ్రంగి, పెనసాం, పున్నాం, ఎస్‌పీఆర్‌పురం గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దేవీ ఆలయంలో ప్రత్యేక పూజలు



దేవీ ఆశ్రమంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: మండలంలోని కుంచాలకుర్మయ్యపేట దేవీ ఆశ్రమంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ విగ్రహానికి పీఠాధిపతి బాలభాస్కర శర్మ అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. సుహాసినీలు కుంకుమార్చనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఐసీఏఆర్ సెట్‌లో 62వ ర్యాంకు



చిగిలిపల్లి మౌనిక

ఎచ్చెర్ల క్యాంపస్: సనపవానిపేట గ్రామానికి చెందిన చిగిలిపల్లి మౌనికకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) సెట్‌లో జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 62వ ర్యాంకు వచ్చింది. ఈ ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఓబీ–సీ మహిళా కేటగిరిలో 21 ర్యాంకు వచ్చింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా తెరవే కవి సమ్మేళనం



సమావేశంలో పాల్గొన్న కవులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని శాంతినికేతన్ కళాశాల ఆవరణలో తెలుగు రచయితల వేదిక(తెరవే) 85వ నెలసాహితీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెరవే అధ్యక్షుడు యు.నాగేశ్వరరావు మాట్లాడుతూ సాహిత్య విలువలు పెంపొందించేలా నూతన శైలిలో సభ్యులంతా కవితలు రాయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి ఆర్.రమణమూర్తి మాట్లాడుతూ 85 నెలలుగా తెరవే ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు వివరించారు. అనంతరం 14మంది కవులు తమ కవితలను వినిపించారు. తెరవే గౌరవ అధ్యక్షుడు బగాది వెంకటరావు కవితా నిర్వహణ అనే అంశంపై ప్రసంగించారు. గజల్ వాసుదేవరావు చక్కనైన గజల్స్ గానం చేశారు. కార్యక్రమంలో కవులు తోట గోపాలరావు, డాక్టర్ బి.కోమలరావు, ముట్నూరు ఉపేంద్రశర్మ, డాక్టర్ నిక్కు అప్పన్న, బి.వెంకటరరావు, జగన్నాథం, ఇద్ది పాపయ్య, జంధ్యాల శరత్‌బాబు, తంగి ఎర్రమ్మ, డబ్బీరు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ జీవీఎల్‌కు సన్మానం



జీవీఎల్ నరసింహంను సన్మానిస్తున్న సంఘ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బీసీ కులాలైన తూర్పు కాపు, శిష్టకరణ, కళింగవైశ్య, సొండి, అరవ కులాలను ఓబీసీలో చేర్చేందుకు రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహం చేస్తున్న కృషి అభినందనీయమని కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రయివేటు హోటల్‌లో జి.వి.ఎల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కళింగవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోణార్క్ శ్రీను, శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు, ఊన్న నాగరాజు, తంగుడు నాగేశ్వరరావు, కోరాడ రమేష్, పి.వి.రమణ, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, పావని, ఎస్‌బీకే చౌదరి, షావుకారి నాగేశ్వరరావు, రామజోగినాయుడు, కిల్లారి నారాయణరావు, అరవల రవీంద్ర, పైడి వేణుగోపాలం, బిర్లంగి ఉమామహేశ్వరరావు, పూడి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



నిమజ్జనం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని రైతుబజార్ జంక్షన్‌లో హారిక కన్‌స్ట్రక్షన్స్, ఇలిసిపురం మెగా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదిపురుష్ వినాయకున్ని ఏర్పాటు చోటే ఆదివారం నిమజ్జనం చేశారు. హారిక ప్రసాద్ సతీమణి శోభారాణి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పంచామృతాలతో అభిషేకం చేశారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి గణపతిని ఏర్పాటు చేసినట్లు హారిక ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో జె.ఎస్.టి.నాయుడు, యూత్ సభ్యులు అప్పలనాయుడు, వాసు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.